# Guru Poojotsavam Performed in Dept. of Computer Science

తేది: 05.09.2019

ద్రావిడ విశ్వవిద్యాలయంనందు కంప్యూటర్ సైన్స్ విభాగంలో "గురు పూజోత్సవం" చాలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువుల యొక్క విశిష్టతను విద్యార్థినీ విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగ ఆచార్యులు లోకనాథ రెడ్డిగారు మాట్లాడుతూ ప్రతివిద్యార్థీ తమ తమ జీవితాల్లో ఉన్నత విలువలను పాటిస్తూ.. సంస్కారవంతమైన జీవితాన్ని అలవర్చుకోవాలని చెప్పారు. స్కూల్ ఆఫ్ సైన్స్ & టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ టి. అనురాధ గారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థీ తమ తమ జీవితంలో స్థిరపడి సమాజానికి సేవచేయాలని పిలుపునిచ్చారు. కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా. వి. కిరణ్ కుమార్ గారు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులందరూ చిత్తశుద్ధితో చదువుకొని తల్లిదండ్రులుకు, విశ్వవిద్యాలయానికి మంచి పేరు ప్రతిష్టతలు తీసుకునిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




